# సాక్షి మానవ హక్కుల నిఘా

NEWSLETTER - 23 ✳ BI MONTHLY ✳ FOR PRIVATE CIRCULATION ONLY ✳ FEB - MARCH 2009



# ఓటు హక్కు కాపాడుకుందాం

...✍ - వి. నందగోపాల్

భారత రాజ్యాంగంలో ప్రతిపాదించినటువంటి సమానత్వం, ఆత్మగౌరవం మరియు అంటరానితనం నిర్మూలన మరియు దళితుల సాంఘిక, న్యాయ, ఆర్థిక రాజకీయ అభివృద్ధికి సాధనాలైన రిజర్వేషన్ విధానం, పౌరహక్కుల పరిరక్షణ చట్టం, ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం, స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ మొదలగు నిబంధనలు, చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, డా॥ బి.ఆర్. అంబేద్కర్ అవిశ్రాంత పోరాటం చేసిన అంశమైన దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు కేటాయించాలన్న కోరిక వెలుగు చూడలేదు. డా॥ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగం యొక్క 73వ మరియు 74వ సవరణల ద్వారా స్థానిక సంస్థలు, పంచాయితీ నియోజిక వర్గాలలో ప్రాతినిధ్యానికై తమకున్న కొద్దిపాటి వనరులతో దళితులు పోరాటం చేస్తూనే ఉన్నారు. ఈ పోరాటాల ఫలితమే గతంలో ఎన్నడూలేనివిధంగా ఈనాడు దేశంలోని అనేక ప్రాంతాలలో దళితులు రాజకీయాలలో ప్రాతినిధ్యం వహిస్తుండడం, నూతన ప్రజాస్వామిక రాజకీయ నేపథ్యాల నిర్మాణం కోసం చురుగ్గా పాల్గొనడం మనం ఈ రోజు చూడకలుగుతున్నాము.

కాలానుగుణంగా నిపుణులైన మరియు చైతన్యవంతులైన దళిత మరియు ఇతర వెనుకబడిన కులాల నాయకులతో ఎన్నికల మరియు రాజకీయ చిత్రం మార్చబడుతుంది. సాంఘిక, రాజకీయ మరియు ఓట్లకు సంబంధించిన రాజకీయాలలో వ్యూహపూరితమైన సమాన అధికారం పొందటానికి ఇది ఒక గుర్తించదగిన మార్పు ఇంకొకవైపున అదేస్థాయిలో దళితులు రాజకీయ భాగస్వామ్యం అణచివేయబడుతున్నది.దళిత మరియు ఇతర అణగారిన కులాలపై బెదిరింపు చర్యలద్వారా అణచివేతకు గురి చేస్తున్న బ్రహ్మణీయ ఆధిపత్యాన్ని మనం గుర్తుకు తెచ్చుకోవాలి. అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని, క్రూరమైన చర్యలను త్రిప్పికొట్టడానికి మనం సిద్దంగా ఉండాలి. స్థానిక సంస్థల స్థాయిలో ఓట్ల సమీకరణ కోసం ప్రతి అంశంలో కులాల మధ్య చిచ్చుపెట్టడం, కులాల మధ్య హద్దులను ఏర్పరచి, అవసరమైన చోట హింసను ప్రోత్సహించడం ఈ బ్రహ్మణీయ వర్గాల కుట్రలో భాగమే. ఈ భయానక రాజకీయ చట్రంలో దళితుల పరిస్థితి అభద్రతకు, అనిశ్చితకూ గురౌతున్నది.

భారత రాజ్యాంగంలో నిర్ధారించిన విధంగా కుల, మత, లింగ, జాతి బేధం లేకుండా పౌరులైన ప్రతివారు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కు కలిగి ఉన్నారనీ చట్టం ముందు అందరూ సమానమనీ, గ్యారెంటీ ఇవ్వబడినప్పటికీ అంతేకాకుండా ఎలక్షన్ నేరాలకు సంబంధించి కట్టుదిట్టమైన ప్రజాప్రాతినిధ్య చట్టం (Representation of Peoples Act) భారతీయ శిక్షాస్మృతి (Indian Penal Code)మరియు ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం మొదలుగునవి ఉన్నప్పటికీ, 62 వసంతాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ అనేక ప్రాంతాలలో దళిత ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోతున్నారు.

ఓటుహక్కు అనేది ఒక ప్రాథమిక హక్కు. ఈ హక్కును వినియోగించుకోవడం ద్వారానే ప్రజాస్వామ్యం నిలబడుతుంది, బలపడుతుంది. దళితుల అతి ముఖ్యమైన అభివృద్ధి పార్శ్వాలలో ఒకటైన రాజకీయ హక్కులపై చైతన్యం చేసి వారి రాజకీయ వ్యక్తీకరణలో, భాగస్వామ్యంలో, సాధికారతలో ఉన్నటువంటి ప్రాథమిక అవాంతారాలను తొలగించాలనే ముఖ్య ఉద్దేశాలతో జాతీయ దళిత ఎన్నికల నిఘా ఏర్పడింది. అత్యధిక సంఖ్యలోవాలంటీర్లను మరియు మంచిగుర్తింపు కలిగిన పౌరులను సంఘటితం చేసి, దళితుల ఓటు హక్కును పరిరక్షించడం, దళిత సమాజంలో రాజకీయ చైతన్యం తీసుకురావడం ఈ నిఘా యొక్క ముఖ్య ఆశయాలు. ప్రజస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో జాతీయ దళిత ఎన్నికల నిఘా గుర్తించదగ్గ ప్రక్రియలను చేపడుతూ మన ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడడానికి దోహదపడగలదని ఆశిస్తూ...

## దళిత్ కాల్ లైన్

**మీ గ్రామమంలో దళితులపై జరిగే ఏవిధమైన దాడులనైనా వెంటనే సాక్షి మానవ హక్కుల నిఘాకు తెలియజేయాలంటే ఉచిత ఫోన్ కాల్ లైన్ నెంబరు : 18004255535 నంబరుకు చేయవలసినదిగా కోరుతున్నాము. ఈ నెంబరుకు BSNL Land లైన్ ద్వారా మాత్రమే చేయవచ్చు. ఏ ఇతర ఫోనుల నుండినైనా చేయదలచుకొంటే 040-27737093 కి చెయవలెను. మీ సమస్యలపై అవసరమైన సలహాలు అందజేయడం మా బాధ్యతగా భావిస్తాము.**

ఇట్లు

సాక్షి మానవ హక్కుల నిఘా

# రానున్న ఎన్నికల్లో దళితులు ఏం చేయాలి?

...✍ - సారంపల్లి

2009 ఏప్రిల్‌లో 13వ రాష్ట్ర శాసనసభకు 15వ పార్లమెంట్‌కు ఎన్నికలు రాబోతున్నాయి. అప్పుడే రాజకీయ పార్టీలన్నీ ప్రచార ఊపులో ఉన్నాయి". దళితుల అభ్యున్నతికి పాటుపడతాం, సామాజిక మార్పు తెస్తాం, ప్రతి వ్యక్తికి కొనుగోలు శక్తి పెరిగే విధంగా నిధులు మంజూరి చేస్తాం. భూములు పంపిణీ చేస్తాం, 'దళితుల అభ్యున్నతే మా ప్రధాన లక్ష్యం' అంటూ వివిధ రకాల నినాదాలు చేస్తూ హోరెత్తే ప్రచారం అప్పుడే ప్రారంభం అయింది. మార్చినెలలో ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ఈ ప్రచార ఉధృతి మరింత పెరుగుతుంది.

2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 1.24 కోట్ల జనాభా దళితులున్నారు. రాజ్యాంగంలో దళితులకు కల్పించిన హక్కులు 6 దశాబ్దాలు గడచినా నేటికీ అమలు కాలేదు. ఏనాడూ, ఏ ప్రభుత్వం దళితుల అభ్యున్నతిని సమీక్షించలేదు. పట్టణ ప్రాంతాల్లో 7%, గ్రామీణ ప్రాంతాల్లో 93శాతంగా వున్న దళితులు నికృష్టమైన జీవనాన్ని కొనసాగిస్తున్నారు. జనాభాలో 16.19శాతంగా వున్న దళితుల అభివృద్ధికి అనేక పథకాలు వచ్చాయి. ముఖ్యంగా ప్లానింగ్ కమీషన్ ఆమోదంతో ఎస్సీ కాంపోనెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పతకం ప్రకారం కేంద్ర, రాష్ట్రాల్లో వ్యయమయ్యే ప్రతి శాఖ నిధులలో 15% శాతాన్ని మాత్రమే దళితుల అభివృద్ధికి కేటాయించాయి. చివరకు బ్యాంకులు చేస్తున్న వ్యాపార లావాదేవీల్లోకూడా 15శాతాన్ని దళితులకు కేటాయించాయి. ఈ పథకం వచ్చిన నాటి నుండి నేటి వరకు కేటాయించిన నిధుల్లో దాదాపు 20వేల కోట్లు దళితుల కొరకు వ్యయం చేయాల్సినవి దారిమళ్ళాయి. నిరంతరం దళితుల ఆర్థికాభివృద్ధి గురించి ఉపన్యాసాలిచ్చే పాలకులు వారి కనీస అవసరాలైన కూడు, గూడు, విద్య, వైద్యం సౌకర్యాలకు కావాల్సిన నిధులు కేటాయించడంలేదు. కేటాయించినవి మధ్య దళారీలు కాజేస్తున్నారు. విచిత్రమేమంటే బడ్జెట్‌లో కేటాయింపులు చూపి దళితులను భ్రమలకు గురిచేసి సంవత్సరాంతమున నిధులు విడుదల చేయకుండా తగ్గించడం అలా మిగిలిన నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళించడం సాధారణంగా జరుగుతున్న ప్రక్రియ. బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికగా కేటాయింపులు పెంచాలని అనేక సంవత్సరాలుగా చేసిన ఆందోళనలు గాలిలో కలిసిపోయాయి.

విద్యారంగంలో ప్రవేశానికి దళితులకు అవకాశాలే తక్కువ. పట్టణ ప్రాంతాల్లో వున్న వారిలో చదువుపై కొంత ఆసక్తి వున్నప్పటికీ మొత్తం దళితుల అక్షరాస్యత స్థానం 53.52 శాతంగా వుంది. పురుషులల్లో 63.51 శాతం కాగా, మహిళల్లో 43.35 శాతం ఇందులో 10వ తరగతి తర్వాత చదువును విరమించుకున్నవారు 70శాతం వున్నారు. మిగిలిన 30శాతంలో ఉన్నత విద్యకు వెళ్ళేవారు 1శాతం లోపే. వీరి విద్యాభివృద్ధికి ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ ఏర్పాటు చేశామని ఐపిఎస్, ఐఎఎస్ పరీక్షలకు వెళ్ళడానికి ట్రైనింగ్ క్లాసులు ఏర్పాటు చేశామని ప్రభుత్వం నిరంతరం ప్రకటనల హోరు సాగిస్తున్నది. అయినా ఇంత వరకు ఆ ట్రయినింగ్‌ల ద్వారా ఉత్తీర్ణులైనవారి సంఖ్య ఎంత? అలా ఉత్తీర్ణత శాతం ఉన్నప్పుడు బ్యాక్‌లాగ్‌పోస్టులు ఎందుకు భర్తీ కావడంలేదు. మహిళల్లో విద్య సౌకర్యం అతి దారుణంగా వుంది. దీనిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం మళ్ళీ బడికి, నల్లబోర్డు పథకం, 6-11 వయస్సులో నిర్బంధ విద్యా లాంటి పథకాలేవి వీరికి ఉపయోగపడుటలేదు.

**భూ సమస్య :**

మొత్తం సాగుభూమిలో దళితులు సాగుచేస్తున్న భూమి 7.8 %మాత్రమే. సంఖ్య రీత్యా సాగుదారులలో 13శాతంగా వున్నారు. వీరికిచ్చిన ప్రభుత్వ అసైన్డ్ భూములు బాగుచేయడానికి ఇందిర ప్రభ పేరుతో ప్రభుత్వం 500కోట్లతో పథకాన్ని ప్రకటించి గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో స్వయంగా ముఖ్యమంత్రి ప్రారంభించారు. కాని ఆ పథకం కింద లబ్ది పొందిన దళితులు ఎంతమంది? కొత్తసాగులోనికి వచ్చిన భూమి ఎంత? ఏనాడైనా ప్రభుత్వం దీనిని సమీక్షించిందా? గత 5 సంవత్సరాల్లో 4 విడతలుగా 5.35 లక్షల ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చినట్లు ప్రభుత్వం చెప్పింది. ఇందులో దళితులకు పట్టాలిచ్చిన భూమి సాగుకు యోగ్యం కానిది. ఈ భూమి ద్వారా దళితుల కొనుగోలు శక్తి పెరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తుంది. వాస్తవానికి ఈ భూమి వారికి అంటగట్టడం ద్వారా రుణగ్రస్తులయ్యారు. భూమి బాగుచేయడానికి తాము చేసిన కూలీ డబ్బులు దీనిపై వెచ్చించారు. మరో ఆదాయం లేక రుణాలు కూడా తెచ్చారు. ఆ భూములు అమ్మినా వారికి రుణం తీర్చలేనంతవుంది. చివరకు కూలీడబ్బులతో వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. ఆస్తులిచ్చి రుణగ్రస్తులను చేయడమంటే ఇదేనేమో! ఇప్పటికే రాష్ట్రంలో 40లక్షల ఎకరాల భూమి పంపిణీకి అనుకూలంగా వుంది. దీనిపై ఎవరికీ ఎలాంటి హక్కులు లేవు. అయినా ప్రభుత్వం భూ సంస్కరణలు అమలు జరుపడానికి బదులు దళితుల భూములు లాక్కొనే విధానాన్ని సెజ్‌ల ద్వారా చేస్తున్నది. ప్రాజెక్టుల పేరుతో, రహదారుల పేరుతో, పరిశ్రమల పేరుతో దళితుల భూములను అతి తక్కువ ధరలకు సేకరిస్తున్నారు. భూమి ఇవ్వడానికి నిరాకరించినవారిపై నిర్బందం సాగిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కోకాపేటలో 47 ఎకరాల భూమిని దళితుల నుండి సేకరించారు. ప్రభుత్వం 700కోట్లకు అమ్ముకొని లాభాలు సంపాదించింది. ఆదాయం వచ్చే భూముల పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఆ భూములన్నీ భూస్వాముల వద్దనే వున్నాయి.

**ఇండ్ల నిర్మాణం :**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం 1,2,3 దశల ద్వారా 80లక్షల ఇళ్ళ నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో దళితులకు పెద్దపీట వేశామన్నారు. మీకు ఇళ్ళు ఇస్తున్నాం? మీ పాత ఇండ్లను పీకేయండని అన్నారు? నమ్మిన ప్రజలు పాత ఇండ్లు పీకేసుకుని కొత్త ఇండ్ల నిర్మాణం చేపట్టారు. పునాదితోనే ఆ ఇండ్లు నిర్మాణం ఆగిపోయింది. నిర్మాణానికి కావాల్సిన డబ్బు ఇవ్వడంలో ప్రభుత్వం

జాప్యం చేసింది. లాభోక్త రూ. 7వేలు తన స్వంతం నుండి చెల్లించాలని షరతు విధించారు. రూ. 7వేలు నిలువ వున్నప్పుడు అప్పు తీసుకోవడం ఎందుకు? ప్రభుత్వం సబ్సిడీ ఆశ చూపి రూ. 7వేలు వారి నుండి బలవంతంగా ఖర్చుపెట్టించారు. సిమెంటు ఇవ్వలేం. మీరేకొనుక్కోండి అంటున్నారు. సిమెంటు ధర బాగా పెరిగింది. తర్వాత దశలకు ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో ఇండ్ల నిర్మాణం కాస్త ఆగింది. కొందరు ఇళ్ళు ఇచ్చినవారికి సర్టిఫికెట్లు ఇవ్వలేదు. సర్టిఫికెట్లు ఇచ్చిన వారికి ఇండ్లు మంజూరి చేయలేదు. అటు పాత ఇల్లు పోయింది, కొత్త ఇల్లు లేక వారు రోడ్డుమీద జీవిస్తున్నారు. ఇదేనా ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం?

**<u>వైద్యం :</u>**

రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా దళితులకు ఉన్న జబ్బులన్నింటికీ సూపర్ స్పెషాలిటీ దవాఖానాల్లో వైద్య సౌకర్యం కల్పిస్తామన్నారు. గుండె మార్పిడి శస్త్రచికిత్సకొరకు వచ్చిన బాలలందరికీ వెంటనే వైద్య సౌకర్యం చేస్తామన్నారు. కాని చాలా మందికి రేషన్ కార్డులు లేకపోవడంతో ఈ సౌకర్యాన్ని పొందలేనివారు కొందరైతే, కార్డులు వుండికూడా వైద్యసౌకర్యానికి నోచుకోనివారెందరో, ప్రతి వ్యక్తి పట్టణానికి వెళ్ళి కార్పోరేట్ హాస్పిటల్‌కు చేరడానికే తగు డబ్బులు లేక నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. 104, 108 అంబులెన్స్ సౌకర్యాలు కూడా వీరికి అంతగా ఉపయోగపడలేదు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు ప్రభుత్వ వైద్య శాలలుసక్రమంగా పనిచేస్తూ డాక్టర్లు, మందులు అందుబాటులో వున్నచో వీరి ఆరోగ్యాలు కొంత మెరుగయ్యేవి. కాని నేడు ఆ అవకాశం కూడా లేదు.

**<u>ప్రభుత్వ పథకాలు :</u>**

దళితుల కొరకు అనేక పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అక్షర జ్ఞానం లేని దళితుల పథకాలను భూస్వాములు, అగ్రకులాల వారే కాజేస్తున్నారు. మైక్రో ఇరిగేషన్ పథకం కింద దళితులకు మంజూరి చేసిన బిందుసేద్యం, తుంపరి సేద్యం పథకాలను ఇచ్చిన వాటిని సమగ్రంగా సర్వే చేస్తే ఆ పథకాలను ఎవరు అనుభవిస్తున్నారో అర్థమవుతుంది. మినీకిట్స్ చిన్న రైతులకు ఇస్తున్నామని వ్యవసాయ శాఖ ప్రకటిస్తుంది. అవి దళితులకు అందని ద్రాక్షలే. బ్యాంకుల్లో ఇస్తున్న రుణాల్లో రాష్ట్రంలో ఏ ఒక్క బ్యాంకు కూడా సహకార సంఘాలతో కలిపి చూసిన దళితులకు ఇవ్వాల్సిన 15శాతం వాటాను ఇవ్వడంలేదు. కొన్ని బ్యాంకులు దళితులపై ఆరోపిస్తూ అర్హత కలిగిన వారు లేరని ప్రచారం చేస్తున్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలుజరుపుతుంది. వేలకోట్ల రూపాయలు విడుదల చేస్తున్నారు. ఈ నిధులన్నీ పనిదినాలు సృష్టించడానికే తప్పా మరో విధంగా వీటిని ఖర్చు చేయరాదు. కాని చాలా వరకు పనులను పాలకవర్గ మంత్రుల అండదండలతో యంత్రాల ద్వారా పనిచేయించి ఈ నిధులనుకూడా కాజేస్తున్న మహానుభావులున్నారు. కనీసం సంవత్సరంలో 100రోజులు పని కల్పించాలని నిబంధన వున్నా నేటికి 60 రోజులు పనిదినాలు కూడా కల్పించడంలేదు. ఈ పథకం ద్వారా విడుదలైన నిధుల్లో కోట్లాది రూపాయలు కుంభకోణం జరిగినట్లు విచారణ సంఘాలు తెలుపుతున్నాయి. కాని ఎవరిమీద చర్యలు తీసుకోలేదు.

చౌక డిపోల ద్వారా పంపిణీ చేస్తున్న ఆహార పదార్థాలు, అంత్యోదయ పథకం ద్వారా ఇస్తున్న బియ్యం వృద్ధులకు ఇస్తున్న పెన్షన్ పథకాలు అర్హులైన దళితులకు అందడంలేదు. అత్యధిక ధరలు వెచ్చించి బియ్యం కొనలేక పస్తులు వుంటున్న కుటుంబాలు ఎన్నో. రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రజలందరికీ ఫ్లోరైడ్ రహిత మంచినీటిని అందిస్తామని ప్రభుత్వం చెప్పింది. కాని దళిత వాడలకు రక్షిత మంచినీటి పథకం కనుచూపు మేరలో లేదు. దళిత వాడల్లో రహదారుల సౌకర్యం, మురుగునీటి పారుదల సౌకర్యంలేక అనారోగ్యానికి గురౌతున్నవారెందరో. ప్రసూతి సౌకర్యాలు లేక దళితులలో శిశుమరణాల సంఖ్య పెరుగుచున్నది. పౌష్టికాహార లోపంతో రక్తహీనతకు గురౌతున్న యువతులు అర్థాయుష్కులవుతున్నారు.

**సామాజిక సమస్య**

అంటరానితనం, గ్రామ బహిష్కారాలు, వేధింపులు, దళిత మహిళలపై అఘాయిత్యాలు నిత్యాకృత్యంగానే సాగుతున్నాయి. భూస్వాముల ఆగ్రహానికి గురైన దళితులపై ప్రభుత్వాధికారులు, పోలీసులు కూడా హింసామార్గాన్ని చేపడుతున్నారు. పేరుకు ఎస్సీ, ఎస్టీ కోర్టులు ఏర్పాటు చేసినా అందుకు తగిన కేసులను పెట్టడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారు. ఎక్కడైనా నిజాయితీగల అధికారి కేసుపెడితే పై అధికారులు వత్తిడి తెచ్చి దాన్ని విరమింపచేస్తున్నారు. రాజ్యాంగం ప్రకారం అంటరానితనం నేరమైనప్పటికీ ఆ నేరాన్ని కొనసాగిస్తున్నవారిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదు. దళితులు చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం నియమించిన ఎస్సీ కమీషన్ ఆదేశాల ప్రకారం ప్రతివారం ఎం.ఆర్.ఓ. మరియు స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ దళిత వాడకు వెళ్ళి అక్కడి సమస్యలను పరిష్కరించాలి. కాని ఏ ఒక్క దళిత వాడకు అలాంటి పర్యటన లేదు. సామాజిక పీడనకు బలైనవారి ఆత్మక్షోభ అనుభవించిన వారికే తెలుస్తుంది.

**రాజకీయాలు - దళితులు :**

దళితులు రాజకీయాలకు అనర్హులు అంటూ గతంలో చాలాకాలంపాటు సమాజానికి దూరంగా వుంచారు. రిజర్వేషన్‌ల ఫలితంగా స్థానిక సంస్థలలోను, శాసనసభలోను, పార్లమెంట్‌లోను కొన్ని సీట్లు కేటాయించారు. స్థానిక సంస్థలలో గెలిచిన వారు భూస్వాముల వత్తిడికి అణిగిమణిగి వుండాల్సిందే. వామపక్షాల బలం వున్నచోట మినహా మిగిలిన ప్రాంతాల్లో ఇది స్పష్టంగా కన్పిస్తుంది. శాసనసభకు గల రిజర్వేషన్‌లలో అర్హులను నియమించుకునే అవకాశం దళితులకు లేదు. ఇంతవరకు ఎంపికయిన అనేక మంది శాసనసభ్యులు శాసనసభలో దళిత సమస్యల గురించి చర్చించిన కాలమెంత? పరిష్కరించిన సమస్యలేమి? ఏనాడైనా సమీక్షించారా? రాజ్యాంగం రూపొందించి 6 దశాబ్దాలు గడచినా దళితుల జీవన విధానంలో, సామాజిక విధానంలో మార్పు ఎందుకు రావడంలేదు?

( ☛ *తరువాయి 5వ పేజిలో....*)

# జాతీయ దళిత ఎన్నికల నిఘా

...✍ - జాతీయ దళిత ఎన్నికల నిఘా, ఎ.పి.

భారత ప్రజాస్వామ్యంలో సముచిత స్థానం కొరకు దళితులు జరుపుతున్న న్యాయ పోరాటం ఒక నిర్ణయాత్మక దశకు చేరుకుంది. మునుపు ఎన్నడూలేని విధంగా రాజకీయాల్లో దళితులు చురుకుగా, పాల్గొనడాన్ని మనము ఈ రోజు చూడగలుగుతున్నాము. కొన్ని రాష్ట్రాలలో వ్యూహాత్మకమైన సాంఘిక మరియు రాజకీయ ప్రక్రియల ద్వారా అయా రాష్ట్రాలలో అధికార సమీకరణాలలో అనూహ్యామైన మార్పులు తీసుకురావడం జరిగింది. ఎంతోకాలంగా కొనసాగుతున్న ఓటు బ్యాంకు రాజకీయాలు దళితులు మరియు ఒబ్సి ల రాజకీయ చైతన్యంలో కొత్త రాజకీయ నేపధ్యాలుగా మార్పుచెందుతున్నాయి.

అయితే వీరి రాజకీయ చైతన్యాన్ని, భాగస్వామ్యాన్ని తక్కువచేయడానికి కూడా అంతే శక్తివంతంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి కారణం బ్రాహ్మణీయ శక్తుల్లో భయం పుట్టడం. అగ్రకుల నాయకుల నుండి ఎదురౌతున్న హింసాత్మాక దాడులు దీని పరిణామమే. రాజకీయంగా సంఖ్యాబలాన్ని పెంచుకోవడంలో పెరుగుతున్న పోటీ వివిధ కులాల మధ్య తీవ్ర విభేదాలకు దారితీస్తున్నాయి. అంతేకాక సమాజంలో వివిధ మతాలు, కులాల ఆధారంగా ప్రజలను విడదీసి, తద్వారా తమ రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి వివిధ బ్రాహ్మణీయ శక్తులు పనిచేస్తున్నాయి. ఈవిధమైనటువంటి రాజకీయ పరి62 సంవత్సరాల స్వాతంత్రం అనంతరం కూడా భారత దేశంలో ఇంకా అనేక చోట్ల దళితులు తమ ఓటు హక్కును స్వతంత్రంగాను మరియు నిర్భయంగాను వినియోగించు కోలేకపోతున్నారు. హింసాత్మక ధోరణులతో అగ్రకులాలు దళితుల ఓట్లను తాము చెప్పిన విధంగా వేయించుకోగలుగుతున్నారు లేదా ఇతరులకు వేయకుండా అపగలుగుతున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగాను మరియు దేశవ్యాప్తంగా దళితులు మరియు వెనుకబడిన కులాలు ఈ రోజున చైతన్యవంతమై రాజకీయ సాధికారత కొరకు సాహసోపేతంగా ముందుకు వస్తున్న కాలం ఇది. ఏప్రిల్ మాసంలో జరగనున్న పార్లమెంటు మరియు అసెంబ్లీ ఎన్నికలు స్వార్ధపర అగ్రరాజకీయ శక్తుల అధికార వాంఛలకు ఎన్నో సవాళ్ళను విసురుతున్నాయి. ఇటువంటి సందర్భంలో దళితుల ఓట్లు నిర్ణయాత్మక శక్తి అన్నది అందరికి తెలిసిన విషయమే. ఇటువంటి పరిస్థితుల్లో దళితులను అగ్రకుల ఆదిపత్యస్వార్ధానికి సమిధలుగా చేయడానికి అనేక కుట్రలు, కుతంత్రాలు, వ్యూహారచనలు చేయడం అనివార్యం అన్నది అందరికి విధితమే. కాబట్టి దళితులపై జరిగే ఒత్తిడులను, భయాలను మరియు వారి ఓట్లను కబళించాలనే చేసే కుతంత్రాలను తెలుసుకొని వాటిని నిర్వీర్యము చేయడానికి, ప్రతిఘటించడానికి మనము రేయింబవళ్ళు నిఘా వేయవలసి ఉన్నది. ఇందుకుగాను మనం ఎన్నికల్లో సర్వసాధారణంగా జరిగే అవినీతి వ్యవహారాలు, ఎన్నికల అపరాధాలు, ఎన్నికల్లో అభ్యర్థులు చేయవలసిన మరియు చేయకూడని పనులు, ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి ప్రతి ఒక్క ఓటరు, ఓటరు హక్కులను పరిరక్షించే మానవహక్కుల కార్యకర్తలు మరియు కమ్యూనిటీ నాయకులు, నాయకురాళ్ళు తప్పనిసరిగా తెలుసుకోవలసిన అవసరం ఉన్నది.

ఈ క్రమంలో జరగనున్న ఎన్నికల్లో దళిత ఓటు హక్కు సద్వినియోగ పరిరక్షణలో భాగంగా అనేక స్వచ్ఛంద సంస్థలు మరియు మానవహక్కుల కార్యకర్తలు ముందుకువచ్చి జాతీయ దళిత ఎన్నికల నిఘాగా ఏర్పడటం జరిగింది. దీని ద్వారా వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే ఆయా పార్లమెంటు స్థానాల్లో సున్నితమైన పోలింగ్ స్టేషన్లను ఎన్నుకొని ఒక్కొక్క పోలింగ్ బూత్‌కి కనీసం ఒక వాలంటీర్‌ను గుర్తించి వారిద్వారా అక్కడ ఉన్న ఓటర్లకు నిర్భయంగా ఓటు వేసుకునే హక్కుగురించి చైతన్యం చేస్తుంది. అవసరమైతే వారికి కలిగిన ఇబ్బంది లేదా అంటకంపై ఫిర్యాదుచేయడం, ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావడం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్ మరియు అసెంబ్లీ రెండింటికి ఏప్రిల్ 16 మరియు 23న ఎన్నికలు జరగనున్నాయి. ఈ దళిత ఎన్నికల నిఘా ద్వారా 16 జిల్లాల్లో 48 అసెంబ్లి నియోజిక వర్గాల్లో ఎన్నికల సందర్భంగా ఉద్రిక్తతలకు గురయ్యే మొత్తం 720 పోలింగ్ బూత్‌లు గుర్తించి వాటిలో కనీసం ఒక్కొక్క వాలంటీర్‌ను అందుబాటులో ఉంచి దళిత ఓటు హక్కు నిఘాగా పనిచేస్తుంది.

---

( ☛4వ పేజి తరువాయి భాగం...)

ఎక్కడో ఒక్కచోట చైతన్యంకలిగినా దాడులు, దౌర్జన్యాలు జరగడంవల్ల ఆర్థికంగా బలహీనులైన వీరు పై వారితో ఘర్షణలకు సిద్దపడుటలేదు. రాజ్యాంగ యంత్రం పూర్తిగా పైవారి ఆధిపత్యాన్నే కొనసాగుతుంది. నేడున్న ఎన్నికల్లో రిజర్వేషన్ మినహాయించి జనరల్ స్థానంలో పోటీచేయగలిగిన దళితులు దేశంలో ఎక్కడైనా వున్నారా? లేరనేది స్పష్టం? కొన్ని సందర్భాల్లో సుప్రీంకోర్టు తీర్పులను పరిశీలించినపుడు పాఠశాల సర్టిఫికెట్స్‌తో దళిత తప్పుడు కుల ధృవీకరణ పొంది పోటీచేసిన వారు వున్నారు. ఒక్కో జిల్లాలో ఒక్కో కులం దళితులకు చెందినదేనన్న వాదనలు మనం వింటున్నాం. కొన్ని జాతులకు ఏ కులాన్నీ నిర్ణయించక సంవత్సరాల తరబడి తమ చుట్టూ తిప్పుకుంటున్న ఘటనలు చూస్తూనే వున్నాం.

ఎన్నికల దృష్ట్యా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం బిసి కులాల్లో కొన్నింటిలో మార్పులు తెచ్చింది. ఇది ఎన్నికలకోసమే కాని వారి క్షేమం కోసం కాదు. నేడు మన ముందున్న ఎన్నికల్లో గత పాలకుల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని తమ వర్గానికి మేలు చేకూర్చగల వారినే ఎన్నుకోవాలి. అందుకు అనుగుణంగా ఆలోచనలు పెరగాలి. దళితులంతా సమైఖ్యంగా అభివృద్ధికి పాటుపడేవారినే ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలి. ప్రస్తుత పాలక పార్టీ అనేక వాగ్దానాలను హామీలవర్షం కురిపిస్తున్నది. ప్రకటనలకు మోసపోకుండా వాస్తవ పరిస్థితిని గుర్తెరిగి మంచి వ్యక్తులను ఎన్నుకోవాలి. దళితులకు వున్న సమస్యలను పరిష్కరించాలి. దళితులకు దయాదాక్షిణ్యాలు కాదు కావాల్సింది, రాజ్యాంగపరంగా, చట్టపరంగా వారికి గల హక్కులను వారికిచ్చి వారిని అభివృద్ధిలోకి తీసుకురావడానికి కృషిచేస్తున్నవారే నిజమైన ప్రజాప్రతినిధులుగా గుర్తించి వారినే ఎన్నుకోవాలి.

# ఎన్నికల్లో అవినీతి వ్యవహారాలు

...✍ - సేకరణ : భారత ఎన్నికల సంఘం పుస్తకం నుండి

ఎన్నికలు సజావుగా, సక్రమంగా జరగాలంటే ఆ ఎన్నికల్లో అవినీతి వ్యవహారాలు, ఎన్నికలకు సంబంధించిన అపరాధాలు లేకుండా చూడవలసివుంటుంది. ఇందుకుగాను పౌరుల తోడ్పాటు చాలా అవసరం.

- ఎన్నికలకు సంబంధించిన అవినీతి వ్యవహారాల్లో ముఖ్యమైనవి లంచం ఇవ్వజూపడం.
- బహుమానాలు ఇవ్వజూపడం లేదా తీసుకోవడం.
- ఓటింగ్‌లో పాల్గొనకుండా ఓటరును నిర్బంధించడం.
- ఓటరు మీద దుష్ప్రభావం చూపించడం.
- మతం, కులం, భాష వంటి ప్రాతిపదికల ఆధారంగా ఓటువేయమనిగాని, ఓటు వేయవద్దనిగాని కోరడం.
- అటువంటి ప్రాతిపదికల ఆధారంగా పౌరులమధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం.
- తప్పడు ధృవీకరణల ఇవ్వడం.
- ఓటర్లను పోలింగ్ స్టేషన్లకు తీసుకుపోవడానికి వాహనాలు ఏర్పాటు చేయడం.
- ప్రభుత్వాధికారుల సహాయం కోరడం.
- పోలింగ్ బూత్‌లు చేజిక్కించుకోవడం వంటివి.

  లంచం అంటే ఎవరైనా అభ్యర్థిని ఎన్నికల్లో నిలబడ్డానికి గాని, నిలబడకుండా ఉండటానికి గాని ఎన్నికల పోటి నుంచి విరమించడానికిగాని, విరమించకుండా వుండటానికిగాని ఎన్నికల్లో పోటీచేసి నిలుచుంటున్న అభ్యర్థి లేదా అతని ఎన్నికల ఏజెంట్ ఆమోదంతో ఎవరికైనా ఇవ్వజూపే బహుమానం, వాగ్దానంవంటివన్నీ లంచంగానే పరిగణించబడతాయి. అలాగే ఎవరైనా ఒక ఓటరును ఓటు వేసినందుకుగాని, వేయనందుకుగాని, వేయమనిగాని, వేయవద్దనిగాని ఎన్నికలల్లో నిలబడినందుకుగాని, నిలబడనందుకుగాని, విరమించి నందుకుగాని, విరమించనందుకుగాని ఇవ్వజూపే ఎటువంటి బహుమానమైనా లంచంగానే పరిగణిం చబడుతుంది. అలాగే అటువంటి చర్యలకు పాల్పడ్డానికి ప్రేరణగాగాని, లేదా ప్రతిఫలంగాగాని ఏదైనా బహుమానం పొందడంగాని, లేదా పొందడానికి అంగీకరించడంగాని లంచంగానే పరిగణించబడుతుంది.

- ఇక్కడ బహుమానం అంటే కేవలం ధనరూపేణ పొందే లేదా ధన రూపేణా విలువకట్టబడే ప్రతిఫలాలే కాదు. అందులో బహుమానం పొందడానికి చేపట్టే అన్ని రకాల వ్యవహారాలు, అన్నిరకాల వినియోగాలు కూడా వచ్చిచేరతాయి. అయితే ఇందులో ఎన్నికల కోసం సక్రమంగా ఖర్చుపెట్టే ఎన్నికల ఖర్చులు మాత్రం చేరవు.
- అలాగే ఎన్నికలకు సంబంధించిన అన్ని వ్యవహారాల్లో మరొక ముఖ్యమైన అవినీతి వ్యవహారం ఓటరును తన ఓటుహక్కును స్వతంత్రంగా వినియోగించుకోకుండా అడ్డుపడటం. ఇలా అడ్డుపడటం ప్రత్యక్షంగా కావచ్చు, లేదా పరోక్షంగా కావచ్చు. లేదా అలా అడ్డుపడటానికి చేసే ప్రయత్నం కూడా కావచ్చు. కాని ఆలా ఏవిధంగా అడ్డుపడ్డా అదంతా అవినీతి వ్యవహారమే అవుతుంది.
- ఎవరైనా ఓటరు తన ఓటుహక్కును వినియోగించుకోవడం వల్ల తద్వారా సామాజిక బహిష్కరణకు లేదా కులం నుంచి, సంఘం నుంచి వెలిఅయ్యే ప్రమాదం ఉందని ఓటరును హెచ్చరించడం కూడా అనీనీతే, అంతేకాదు ఓటరును గాని, అభ్యర్థినిగాని వారు తాము చేసే ప్రయత్నం కూడా కావచ్చు. కాని అలా ఏవిధంగా అడ్డుపడ్డా అదంతా అవినీతి వ్యవహారమే అవుతుంది.
- ఎవరైనా అభ్యర్థిగాని, అతని ఏజెంటుగాని లేదా వారి అంగీకారంతో మరే వ్యక్తిగాని ఏ ఓటరునైనా మతం, కులం, జాతి, సంఘం, భాష వంటి ప్రాతిపదికల అధారంగా ఓటు మేయమనిగాని, వేయవద్దనిగాని కోరుకోవడం స్పష్టంగా అవినీతే అలాగే మత చిహ్నాలను ఓటరు ముందు పెట్టి, వాటిద్వారా అతనిని ప్రలోభపరచాలనుకోవడం లేదా జాతీయ చిహ్నాలను, జాతీయ పతాకాన్ని ఓటరుముందు పెట్టి అతన్ని ప్రలోభపెట్టాలనుకోవడం కూడా అవినీతికిందే వస్తుంది. కాని ఎన్నికల్లో పాల్గొంటున్న అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు మాత్రం జాతీయ చిహ్నాలకిందకు రావు.
- ఎన్నికల్లో పాల్గొంటున్న అభ్యర్థిగాని, అతని ఏజెంటుగాని, లేదా వారి అనుమతితో మరే వ్యక్తిగాని భారత పౌరుల మధ్య వివిధ తరగతుల మధ్య మతం, తెగ, కులం, భాష వంటి ప్రాతిపదికల మీద విద్వేషాన్ని, శత్రుత్వాన్ని రెచ్చగొట్టడంగాని, రెచ్చగొట్టే ఎటువంటి ప్రయత్నంగాని తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలని చేసే ఎటువంటి ప్రయత్నమైనాగాని అవినీతిగానే పరిగణించబడుతుంది.
- ఎన్నికల్లో పాల్గొంటున్న అభ్యర్థిగాని, అతని ఏజెంట్‌గాని, లేదా వారి అనుమతితో మరే వ్యక్తిగాని ఎన్నికల్లో పాల్గొంటున్న మరే అభ్యర్థి శీలానికి, ప్రవర్తనకు సంబంధించిన ఎటువంటి అసత్యాన్ని ప్రచురించినా తద్వారా ఆ అభ్యర్థి ఎన్నిక అవకాశాలను ప్రభావితం చేయడానికి ఎటువంటి ప్రయత్నం చేసినా అది కూడా అవినీతిగానే పరిగణించబడుతుంది.

( ☛ తరువాయి 7వ పేజిలో....)

# ఎన్నికల సందర్భంలో చేయవలసినవి, చేయకూడనివి

**చేయవలసినవి :**

- ☛ ప్రతివ్యక్తికీ తన ఇంట్లో తాను ప్రశాతంగా, ఏకాంతంగా, ఆటంకాలు లేకుండా జీవించే హక్కు ఉంది. దాన్ని అందరూ గౌరవించాలి.
- ☛ రోడ్లపై జనం ప్రయాణానికి అడ్డంకులుండకూడదు. ట్రాఫిక్‌కు ఎటువంటి ఆటంకమూ కలిగించకుండా ఊరేగింపులు వగైరా జరుపుకోవాలి.
- ☛ ఊరేగింపుల్లో ప్రశాంతంగా పాల్గొనాలి. అల్లర్లకు పాల్పడకూడదు. మనతో అల్లరికి దురుపయోగం చేయడానికి పనికివచ్చే వస్తువులు తీసుకువెళ్లకూడదు.
- ☛ ఓటర్ల గుర్తింపు చీటీలమీద ఏ పార్టీగుర్తూ, పేరూ, అభ్యర్థిపేరూ ఉండకుండా చూసుకోవాలి. ఎటువంటి గుర్తులూ లేని సాదా కాగితం వాడాలి.
- ☛ పోలింగ్ రోజున వాహనాలు వాడడానికి సంబంధించిన నియమాలను తుచ తప్పకుండా పాటించాలి.
- ☛ ఎవరైనా ఎంత పెద్ద పదవిలో ఉన్న వ్యక్తి అయినా (ఉదా॥ ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపి, ఎంఎల్ఏ మొ॥) ఎన్నికల సంఘం నుండి ప్రత్యేకమైన అనుమతి పత్రం ఉంటేనే పోలింగ్ బూత్‌లో ప్రవేశించవచ్చు. ఓటరు ఓటువేయడానికి మాత్రమే పోలింగు బూత్‌లో ప్రవేశించాలి.
- ☛ ఎన్నికలకు సంబంధించిన ఏ ఫిర్యాదయినా ఎన్నికల సంఘ పరిశీలకునికి, లేదా రిటర్నింగ్ అధికారికి, జోనల్ లేదా సెక్టర్ మేజిస్ట్రేటుకు, భారత ఎన్నికల సంఘానికి చేయవచ్చు.

**చేయకూడనివి :**

- ☛ ఎటువంటి అవినీతి చర్యలకు పాల్పడకూడదు. ఓటు వేయడం, వేయకపోవడం కోసం లంచం ఇవ్వడంకాని, తీసుకోవడం కాని చేయకూడదు. అనుచితమైన ప్రభావం వేయకూడదు. ఓటర్లను అడ్డుకోకూడదు. మరొకరికి బదులుగా ఓటు వేయకూడదు. పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో ఎటువంటి సభలూ నిర్వహించకూడదు. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు తీసుకుపోకూడదు, తిరిగి తీసుకురాకూడదు.
- ☛ ఏ వ్యక్తి ఇంటిముందు వారి అభిప్రాయాలుగాని, కార్యకలాపాలుగాని నచ్చనందువల్ల ధర్నాలు, పికెటింగులు నిర్వహించకూడదు.
- ☛ ఎవరి భూమి, ఇల్లు, ప్రహరీగోడమీదనయినా వారి అనుమతిలేకుండా జండాలు పాతడం, బ్యానర్లు కట్టడం, పోస్టర్లు అంటించడం, నినాదాలు రాయటం చేయకూడదు.
- ☛ కదిలే, కదలని వాహనాల మీద అమర్చిన లౌడ్‌స్పీకర్లు ఉదయం 6 గంటలకు ముందు, రాత్రి 10 గంటల తరువాత ఉపయోగించకూడదు. సంబంధిత అధికారులు అనుమతి పొందే వాటిని ఉపయోగించాలి.
- ☛ ముందు అనుమతి తీసుకోకుండా సభల్లోనూ, ఊరేగింపుల్లోనూ కూడా లౌడ్‌స్పీకర్లు వాడకూడదు. స్థానిక పరిస్థితులు, సమయం సందర్భానుసారం సంబంధిత అధికారుల నియమ నిబంధల ననుసరించి నడుచుకోవాలి.
- ☛ ఎన్నికల సమయంలో మద్యం సరఫరా చేయకూడదు.

**( సేకరణ : భారత ఎన్నికల సంఘం పుస్తకం నుండి )**

---

*( ☛ 6వ పేజి తరువాయి భాగం....)*

- ☛ ఎన్నికల్లో పాల్గొంటున్న అభ్యర్థికిగాని, అతని ఏజెంటు కుటుంబ సభ్యులు కాకుండా తక్కిన మరే ఓటరునైనా పోలింగ్ స్టేషన్‌కు తీసుకుపోవడానికి కాని, లేదా పోలింగ్ స్టేషన్ నుండి తీసుకురావడానికి గాని ఎటువంటి వాహనాలను వినియోగించినా, ఏర్పాటు చేసినా, అద్దెకు తెచ్చినా, ఉచితంగా చేసినా కూడా అది అవినీతిగానే పరిగణించబడుతుంది.
- ☛ అలాగే వివిధ రకాల ప్రభుత్వాధికారులు అంటే గెజిటెడ్ అధికారులు, న్యాయాధికారులు, కేంద్రప్రభుత్వ సాయుధ దళ అధికారులు, పోలీసు అధికారులు, ఎక్సైజు అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు కాకుండా తక్కిన రెవెన్యూ అధికారులు మొదలైనవారినుండి ఏ అభ్యర్థి అయినా, లేదా వారి ఏజెంటు అయినా లేదా వారికి సంబంధించిన ఏ వ్యక్తి అయినా ఎటువంటి సహాయాన్ని పొందినా, పొందటానికి ప్రయత్నించినా, పొందటానికి వారితో కలిసి కుమ్మక్కయినా అదంతా అవినీతిగానే పరిగణించబడుతుంది. ముఖ్యంగా ఏ ప్రభుత్వాధికారి అయినా ఏ అభ్యర్థికైనా ఎన్నికల ఏజెంట్‌గా పనిచేయడం ఆ అధికారి అభ్యర్థికి ఎన్నికల్లో సహాయం చేయడంగానే పరిగణించడం జరుగుతుంది.
- ☛ అలాగే ఎన్నికలు నిర్వహించేవేళ పోలింగ్ బూత్‌లను ఎన్నికల్లో పాల్గొంటున్న అభ్యర్థిగాని, అతని ఏజెంట్‌గాని, లేదా వారి అనుమతితో మరే వ్యక్తిగాని కైవసం చేసుకోవడం అవినీతిగా పరిగణించబడుతుంది.

## దళితుల ఓటుహక్కుపై జరిగే ఆటంకాలు

...✍ - జాతీయ దళిత ఎన్నికల నిఘా, ఎ.పి.

సాధారణంగా దళితుల ఓటు హక్కును తమకు అనుకూలంగాను లేక తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగాను ఉపయోగించుకోవడానికి ఆధిపత్య కులాల రాజకీయ నాయకులు కల్పించే ఆటంకాలు, ప్రలోభాలు, ఒత్తిడిలు, భయాలు క్రింది విధంగా ఉంటాయి.

1. దళిత గ్రామంలో గుడికి కొంత డబ్బు ఇవ్వడం లేక మొత్తం గ్రామానికి ఏదైనా ఒక పనికి డబ్బు ఇస్తామని చెప్పడం.
2. ఎన్నికల ముందు కుళాయిలు, మంచినీటి వసతి, కరంటు ఇటువంటి వసతులు కల్పించడము.
3. తమకు అనుకూలమైన వ్యక్తుల ద్వారా ఎవరు ఏపార్టీకి మద్దతు ఇస్తున్నారో తెలుకోవడం, వ్యతిరేకంగా ఉన్నవారిపై ఏదో ఒక రీతిలో ఒత్తిడి తీసుకురావడం.
4. తమకు అనుకూలంగా ఓటు వేయకపోయినా, వ్యతిరేక పార్టీకి ఓటు వేసినా తమపై ఆధారపడిన ఆర్థిక సంబంధమైన విషయాల్లో ఉదా॥ కౌలు భూమి, అప్పు, సేద్యము, పాలి ఆవులు, మేకలు, గొర్రెలు మొదలగు విషయాల్లో నష్టము చేస్తామని బెదిరించడము.
5. మొత్తము దళిత గ్రామాన్నే బహిష్కరిస్తామని బెదిరించడము.
6. తమ పొలాలగుండా వెళ్ళేదారులను మూసివేస్తామని, గ్రామ ఉమ్మడి ఆస్తులైన కొండ, గుట్ట, ఆడవి, వాగు, వంక, చెరువు మొదలైనవాటి వినియోగాన్ని అందుబాటు లేకుండా చేస్తామని బెదిరించడము.
7. వివిధ ప్రభుత్వ పథకాలు, రేషన్ షాపులు, కార్డులు రానీయకుండా చేస్తామని బెదిరించడము.
8. ఓటింగ్ లిస్ట్‌లో ఓటు లేకుండా చేయడము.
9. మద్యము, డబ్బు, బట్టలు, వస్తువులు లేదా ఇతర విధానాలలో మభ్యపెట్టడం.
10. ఎన్నికల రోజు దళిత వాడనుండి పోలింగ్ స్టేషన్‌కు వాహనాన్ని ఏర్పాటు చేయడం.
11. పోలింగ్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున గలభా జరిగినదనీ కాబట్టి ఓటు వేయడానికి వెళ్ళనవసరం లేదు అని, వెళ్లడం క్షేమంకాదని పుకార్లు పుట్టించి వారిని కలవర పెట్టడము లేదా ఒక నిర్ణీత సమయం తరువాతనే వెళ్లవలసినదిగా చెప్పడం.
12. పోలింగ్‌బూత్‌లో ఏజెంట్‌గా ఉన్నవారు దళిత ఓటర్లను అసలైన ఓటరు కాదని (ముఖ్యంగా పట్టణాలలో చదువుకుంటున్న విద్యార్థులు లేదా పని చేసుకోవడానికి వెళ్ళిన వ్యక్తులు) పదేపదే సవాలు చేయడం.
13. ఓటు వేయడానికి వెళ్ళిన దళితులకు వారి ఓటు ముందే పోల్ అయిపోయినది అని తెలియజేసి వెనక్కి పంపివేయడం.
14. ఇచ్చిన డబ్బు తీసుకోకుంటే తనకు వ్యతిరేకంగా ఓటు వేస్తారని నిర్ధారించుకొనడం, భయపడి తీసుకొంటే తక్కువ ఓట్లు వచ్చినా, లేక ఓడిపోయినా తాను ఇచ్చినడబ్బు వెనక్కి ఇవ్వమని బెదిరించడం.

### సవాలు చేసిన ఓటు

- ఓటరు తన ఓటు వేయడానికి వెళ్ళినప్పుడు పోలింగ్ స్టేషన్‌లో పార్టీల తరపున వున్న ఏ ఏజెంటైనా ఓటరు గుర్తింపును రూ॥ 2/- డిపాజిట్ చేసి సవాలు చేయవచ్చు.
- అప్పుడు అక్కడ వున్న ప్రిసైడింగ్ అధికారి సంక్షిప్తంగా విచారణ చేస్తారు.
- సవాలు నిలబడకుంటే, ఓటరు ఓటు వేయవచ్చు.
- సవాలు బుజువైతే, ఓటరును ఓటువేయడానికి అనుమతించబడరు. అంతేకాక ఆ ఓటరును పోలీసులకు అప్పగిస్తారు.

### టెండర్డ్ ఓటు

- ఒకవేళ ఓటరు ఓటు వేయడానికి వెళ్ళేటప్పటికే అతని ఓటు అప్పటికే ఇంకెవరో వేసివెళ్ళిపోయారు.
- అటువంటి పరిస్థితుల్లో ఆ ఓటరు తన గుర్తింపును నిరూపించుకొంటే ప్రిసైడింగు ఆఫీసర్ ఆ వ్యక్తిని ఎలక్ట్రానిక్ యంత్రం ద్వారా కాక బ్యాలెట్ పేపరు ద్వారా ఓటు వేయనిస్తారు.
- బ్యాలెట్ పేపరు తీసుకొని ఓటింగ్ గదిలోకి వెళ్ళి, స్టాంపుతో గుర్తువేసి, బ్యాలెట్ పేపర్‌ను మడిచి తెచ్చి ప్రిసైడింగ్ అధికారికి అందచేయాలి. ఆయన దాన్ని కవర్‌లో పెట్టి సీలు చేస్తాడు.

### చూపు లేనివారు మరియు నిలబడలేని వృద్దులు ఓటు వేయుట

- 18 ఏళ్ళపైబడిన వ్యక్తిని సహాయకుడుగా తోడు తెచ్చుకోవచ్చు.
- ఒకేవ్యక్తి ఇద్దరి కంటే ఎక్కువ మంది ఓటర్లకు సహాయకుడుగాతోడు రాకూడదు.
- సహాయకుడుగా వచ్చిన వ్యక్తి ఓటరు ఎవరికి ఓటు వేశాడు అన్న విషయాన్ని రహస్యంగా ఉంచుతానని ధృవపరచాలి.
- పోలింగ్ స్టేషన్‌లోని పోలీస్ అధికారులు కాని, లేక ఏజెంట్లుగాని సహాయకుడుగా వ్యవహారించకూడదు.
- ఎవరి సహాయమూ లేకుండా స్వయంగా కూడా (బెయిలీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఏర్పాటుచేసిన ఎన్నికల బూత్ నందు వేయవచ్చు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి

**సాధారణ ప్రవర్తన**

1. అప్పటికే ఉన్న విభేదాలను మరింత పెంచేట్లు, లేక పరస్పరద్వేషాన్ని సృజించేటట్లు, కులాలు, జాతులమధ్య, మతపరమైన లేక భాషాపరమైన ఉద్రేకాలను కలిగించే ఏ రకమైన కార్యకలాపాలను ఏ పార్టీగానీ, లేక అభ్యర్థులుగానీ నిర్వహించరాదు.

2. ఇతర రాజకీయ పక్షాలను గూర్చిన విమర్శ చేసిన పక్షంలో, అదికార విధానాలకు, కార్యకలాపాలకు, పాత రికార్డుకు, పనికి మాత్రమే పరిమితమై ఉండాలి. ఇతర పార్టీల నాయకులు లేక కార్యకర్తల ప్రజా కార్యకలాపాలకు సంబంధించని వ్యక్తిగత జీవితపు అన్నికోణాలు విమర్శను పార్టీలు, అభ్యర్థులు పరిహరించాలి. సరిచూసుకోని ఆరోపణలు లేక వక్రీకరణలపై అధారపడి ఇతర పార్టీలు లేక వారి కార్యకర్తలను విమర్శించటం పరిహరించాలి.

3. ఓట్లను పొందడంకోసం కులం, మత పరమయిన భావాల పరంగా అభ్యర్థనలు చేయ్యకూడదు. ఎన్నికల ప్రచార కోసం మసీదులు, చర్చీలు, దేవాలయాలు లేక మరే ఆరాధానా ప్రదేశాలనూ వేదికగా ఉపయోగించకూడదు.

4. ఓటర్లకు లంచం ఇవ్వడం, ఓటర్లను బెదిరించటం, అసలు ఓటర్లకు బదులుగావేరే వ్యక్తులను ఓటర్లుగా వ్యవహరింపచేయటం, పోలింగు స్టేషన్లకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయ్యటం, పోలింగ్ పూర్తవటానికి నిర్ణయించిన సమయానికి ముందు 48 గంటల కాలంలో పబ్లిక్ మీటింగులు నిర్వహించటం, పోలింగు స్టేషనుకు, పోలింగు స్టేషన్ నుండి ఓటర్లను తీసుకురావటం, తీసుకెళ్ళటం వగైరా చర్యలు ఎన్నికల చట్టపరిధిలో అవినీతికరమైన చర్యలు శిక్షింపతగిన చర్యలు. ఇలాంటి వాటిని పరిహరించే విషయంలో అన్ని పార్టీలూ, అందరు అభ్యర్థులూ జాగ్రత్తపడాలి.

5. ప్రతి వ్యక్తికీ ప్రశాంతంగా, శాంతియుతంగా గృహజీవితాన్ని గడిపే హక్కుంది. ఆ వ్యక్తి రాజకీయ భావాలు, కార్యక్రమాల పట్ల రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అయిష్టత ఉన్నప్పటికీ, ఆవ్యక్తి ప్రశాంత గృహజీవితాన్ని వారు గౌరవించాలి. సదరు వ్యక్తి అభిప్రాయాలు లేక కార్యక్రమాలపట్ల నిరసన వ్యక్తపరచటం కోసం, అతని ఇంటి ముందు ఎలాంటి పరిస్థితులలోను వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించటం, పికెటింగ్ చేయటం కూడదు.

6. జెండా కర్రలు నిలబెట్టటానికి, బ్యానరు తగిలించటానికి, నోటీసులు అతికించటానికి, నినాదాలు రాయటానికి, తత్ సంబంధమైన ఇతర పనులకు ఏ వ్యక్తి భూమి, ప్రహరీగోడ వగైరాలను సదరువ్యక్తి అనుమతి లేకుండా వినియోగించటానికి ఏ రాజకీయ పార్టీగానీ, అభ్యర్థిగానీ తన అనుచరులను వినియోగించరాదు.

7. ఇతర పార్టీలు నిర్వహించే ఊరేగింపులు సమావేశాలను భగ్నం చెయ్యకుండా లేక అడ్డంకులు సృష్టించకుండా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జాగ్రత్త వహించాలి. మరో రాజకీయ పార్టీ నిర్వహించే మీటింగ్‌ను ఓ రాజకీయ పక్షానికి చెందిన కార్యకర్తలు, సానుభూతిపరులు భగ్నం చేయడానికి ప్రయత్నించరాదు, మౌఖికంగాగానీ, వ్రాతపూర్వకంగాగానీ ప్రశ్నలు వెయ్యటం, తమపార్టీ కరపత్రాలను పంచటంగానీ చెయ్యకూడదు. ఓ పార్టీ జారీచేసిన పోస్టర్లను మరోపార్టీ కార్యకర్తలు తొలగించరాదు.

**పోలింగ్ రోజు :**

**రాజకీయ పక్షాలన్నీ, అభ్యర్థులందరూ :**

1. ఓటర్లు, తమ ఓటు హక్కును ఎలాంటి ఇబ్బంది లేదా అడ్డంకి లేకుండా పూర్తి స్వేచ్ఛతో వినియోగించుకోవటానికీ, ప్రశాంతంగా పోలింగు జరగటానికీ ఎన్నికల డ్యూటీలో ఉన్న అధికారులకు సహకరించాలి.

2. తమ తమ కార్యకర్తలకు తగిన బాడ్జీలు లేదా గుర్తింపు కార్డులను ఇవ్వాలి.

3. ఓటర్లకిచ్చే గుర్తింపు స్లిప్‌లు తెల్లకాగితాలయి ఉండాలి తప్ప, వాటిమీద ఏ చిహ్నం, అభ్యర్థిపేరు లేదా పార్టీపేరు ఉండకుండా చూసుకోవాలి.

4. పోలింగు రోజున, అంతకు ఇరవైనాలుగు గంటలముందు సారా, కల్లు లాంటివి పంచటాన్ని పరిహరించాలి.

5. అభ్యర్థి, పార్టీలకార్యకర్తలు, సానుభూతిపరులమధ్య కొట్లాటలు, అవేశోద్వేగాలను పరిహరించే దిశగా రాజకీయపక్షాలు, అభ్యర్థులు పోలింగ్‌బూత్‌ల ముందు, తాము నిర్వహించే శిబిరాల దగ్గర అవసరంగా జనంగుమికూడకుండా చూసుకోవాలి.

6. అభ్యర్థి తన శిబిరం చాలా నిరాడంబరంగా ఉండేట్లు చూసుకోవాలి. వారు ఎలాంటి పోస్టర్లు, జెండాలు, చిహ్నాలు లేదా మరెలాంటి ప్రచార వస్తువులను ప్రదర్శించరాదు. తిండి పదార్థాలను శిబిరాల వద్ద అందించకూడదు. అపైన గుంపులను అనుమతించకూడదు.

7. పోలింగు రోజున తాము నడిపించే వాహనాలపై విధించిన నిబంధనలకు కట్టుబడి ఉండేటట్లు అధికారులకు సహకరించాలి, వాటికోసం అనుమతులు పొందాలి. ఆ అనుమతులను స్పష్టంగా కనబడేటట్లు వాహనాలపై ప్రదర్శించాలి.

( సేకరణ : భారత ఎన్నికల సంఘం పుస్తకం నుండి )

# ఎలక్షన్ సందర్భంలో ఓటు హక్కు పరిరక్షణకై దళిత కార్యకర్తలు, ప్రజాసంఘాలు తీసుకోవలసిన చర్యలు

భారతీయ పౌరులైన మరియు ఓటు హక్కుకలిగిన ప్రతిపౌరుడు ఎన్నికల సమయంలో జరిగే అన్యాయాలు, అవినీతి చర్యలు, దళితుల ఓటు హక్కుల ఉల్లంఘనలు జరిగినప్పుడు బాధ్యతలగల పౌరులుగా వాటిని గమనించి, ఎలక్షన్ కమీషన్‌కు, జిల్లా స్థాయి ఎలక్షన్ కమీషన్‌కు మరియు ఇతర సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించి, పౌరుల రాజకీయ మరియు ఓటు హక్కును కాపడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. మరి ముఖ్యంగా దళితుల ఓటు హక్కును కాపాడే బాధ్యత ప్రతి ఒక్క దళిత కార్యకర్త, ప్రజాసంఘాలు అందరూ కూడా స్వీకరించి, రాష్ట్ర ఎన్నికలలో దళితుల ఓటు హక్కును నిరాటంకంగానూ, నిర్భయంగా ఉపయోగించుకునే విధంగా చైతన్యాన్ని కలిగించాలనీ, ఓటు హక్కుపై జరిగే ఉల్లంఘనల నిరోధానికి, నిందితులకు శిక్షపడే విధంగా క్రింద ఇవ్వబడిన సూచనల ప్రకారం ఫిర్యాదులు చేసి, బాధితులకు న్యాయం జరిగే విధంగా సహకరించాలని ఆశిస్తూ ఈ క్రింది సూచనలు, వివిధ రకాలైన సంబంధిత చట్టాలు, సెక్షన్లను ఉపయోగించుకోలరు.

**ప్రధాన ఎన్నికల అధికారి ఆంధ్రప్రదేశ్‌కు ఫిర్యాదు చేయాలంటే**

ఉచిత ఫోన్ లైన్ :1100

ల్యాండ్ లైన్ ఫోన్ :040-27071190

ఇంటర్‌నెట్ ద్వారా : www.ap.gov.in/c2g

**చేపట్టవలసినచర్యలు :**

- గుర్తించిన ఉద్రిక్త ప్రాంతాలలో ఉల్లంఘనలు అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే సమాచారాన్ని రాష్ట్ర స్థాయిలోని ఎన్నికల నిఘా కంట్రోల్ రూమ్‌కి మరియు జాతీయ స్థాయిలోని ఎన్నికల నిఘా కంట్రోల్ రూమ్‌కి తెలియజేయడం, వాటిని నమోదు చేయడం.
- వెనువెంటనే ఈ సమాచారాన్ని ఫిర్యాదులుగా తయారు చేసి స్థానిక స్థాయిలోను మరియు రాష్ట్రా స్థాయిలోను గల తత్ సంబంధిత ఎన్నికల కమీషన్ అధికారులకు తెలియజేయడం.
- తీవ్రమైన సంఘటనలకు సంబంధించి లేక సంబంధిత అధికారులు సరైన చర్యలు చేపట్టినప్పుడు ఈ విషయాలను ఎన్నికల కమీషన్ దృష్టికి సంబంధిత సిటిజన్స్ కన్‌సర్న్ తెలియజేయడం.

**ఫిర్యాదులు తయారు చేయడానికి కొన్ని సూచనలు :**

వాలింటీర్ ఫిర్యాదు తయారు చేసేటప్పుడు, ఫిర్యాదులో ఈ క్రింది విషయాలు ఉండేటట్లు చూడాలి.

1. **ఫిర్యాదు చేస్తున్న సందర్భము :** ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన వివరాలు తెలియజేయండి. ఉదా॥ పోలింగ్ స్టేషన్ ప్రాంతము పేరు, మండలము పేరు, నిఘా నియోజకవర్గం పేరు మరియు జిల్లా పేరు.
2. **జరిగిన సంఘటన గూర్చి వివరాలు :** ఎన్నికల ప్రక్రియ క్రమంలో ఓటరుపై ప్రభావితం చేయడానికి జరిగిన దాడి, హింస, భయపెట్టడం మరియు ఒత్తిడి.

(1) భయపెట్టిన లేక దాడిచేసిన లేక ఓటర్ల ఇష్టానికి వ్యతిరేకంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తుల గురించి వారిపేరు, కులం, రాజకీయ సంబంధాలు, సంఘటన జరిగిన స్థలము, తేది మరియు సమయము గురించి తెలియజేయాలి.

(2) దాడి జరిగిన తీరు నిందితులు ఉపయోగించిన పదజాలాన్ని, భయపెట్టాడానికి వాడినటువంటి మాటలను మరియు తిట్లను (కులం పేరుతో దూషించి ఉంటే ఆమాటలను యధాధంగా) వివరంగా వ్రాయాలి మరియు ఏ అభ్యర్థి కొరకు ఓటు వేయమని ఒత్తిడి తెచ్చారో లేక ఏ అభ్యర్థికి ఓటు వేయకూడదని ఒత్తిడిచేశారో వివరంగా వ్రాయవలెను.

(3) నిందితులు ఏ విధమైన చర్యలు, దాడులు చేశారు వివరంగా తెలియజేయాలి. ఏ విధమైన భౌతికదాడులు, ఉపయోగించిన ఆయుధాలు, నష్టపరిచినటువంటి వస్తువులు, ఆస్తులు (ఉదా ॥ ఇల్లు, పశువుల కొట్టము, పశువులు, గడ్డివాము, చెట్లు మొదలైనవి) ఎంత నష్టం జరిగింది మొదలుగు విషయాల గురించి వివరంగా వ్రాయాలి.

(4) ఈ సంఘటనలో గాయపడిన దళితుల వివరాలు గురించి వ్రాయవలెను.

(5) దాడిజరిగినప్పుడు అక్కడ ఉండిన సాక్షుల గురించి వివరించాలి.

**పోలింగ్ స్టేషన్‌లో రిగ్గింగ్ సంఘటన మీదృష్టికి వచ్చినట్లయితే :**

1. జరిగిన రిగ్గింగ్ విధానం గూర్చి వివరించండి. ఒకవేళ దళిత ఓటర్లు ఓటు వేయడానికి వచ్చిన సమయంలోనే వారి ఓట్లన్ని ముందే వేయబడినాయి అని లేక ఏదో ఒక కారణం చెప్పి వారిని వెనక్కు పంపించి వేయడం జరుగుతున్నదని మీకు స్పష్టమైతే వెంటనే జరిగిన విషయాలను వివరంగా ఫిర్యాదు రూపంలో రాసి సంబంధిత ఎలక్షన్ అధికారి దృష్టికి తీసుకొనిరావలెను.
2. అగ్రకులాల వారు ఓటు వేస్తున్నారని అందుకు గాను వేరొక సమయంలో దళితులు రావలెను అని వెనుక్కు పంపబడుతున్న లేక దళితులందరిని ఇతరులతో పాటుకాకుండా ఒక ప్రత్యేక వరుసలో నిలబెట్టినట్లయితే వెంటనే ఈ విషయాన్ని వివరంగా ఫిర్యాదు రూపంలో రాసి ఎన్నికల అధికారికి పంపవలెయును. దాని నకలును జాతీయ దళిత ఎన్నికల నిఘా, రాష్ట్రస్థాయి ఆఫీసుకు కూడా పంపవలెను.

**- జాతీయ దళిత ఎన్నికల నిఘా, ఎ.పి.**

# ఎన్నికల నేరాలకు సంబంధించిన కొన్ని చట్టాలు మరియు సెక్షన్లు

**ఎన్నికలకోడ్ 171 ప్రకారం నేరాలచిట్టా :**

సెక్షన్ 171 బి ఓటర్లకు డబ్బుఇచ్చి ప్రలోభపెట్టడం.

సెక్షన్ 171 సి ఓటర్లను ప్రభావితం చేయడం.

సెక్షన్ 171 డి దొంగ ఓట్లు వేయడం.

సెక్షన్ 171 జి తప్పుడు ధృవపత్రాలు సమర్పించడం.

సెక్షన్ 171 హెచ్ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు ఎరచూపడం.

సెక్షన్ 171 ఐ ఎన్నికల వ్యయ నివేదికలను సకాలంలో ఎన్నికల అధికారులకు సమర్పించకపోవడం.

**ఎన్నికల నియమావళి ప్రకారం సెక్షన్లు :**

సెక్షన్ 123 ఓటర్లకు లంచం ఇవ్వజూపడం, ప్రలోభపెట్టడం, కులమత, వర్గ, భాషాపరమైన, మతపరమైన జెండాలను చూపించి ఓట్లు అభ్యర్థించడం.

సెక్షన్ 125 ఎన్నికల్లో రెండు వర్గాల మధ్య, వైషమ్యాలను పెంచడం.

సెక్షన్ 126 నిషేధ సమయంలో బహిరంగసభలు నిర్వహించడం.

సెక్షన్ 127 ఎన్నికల సమావేశాలకు ఆటంకం కలిగించడం

సెక్షన్ 127 ఎ పోస్టర్లు, కరపత్రాల ముద్రణలో ఎన్నికల కమిషన్ విధించిన ఆంక్షలు ఉల్లంఘించడం.

సెక్షన్ 128 రహస్య ఓటుహక్కుకు భంగం కలిగించడం.

సెక్షన్ 130 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం చేయడం.

సెక్షన్ 131 పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధన ఉల్లంఘన.

సెక్షన్ 132 పోలింగ్ కేంద్రాల వద్ద అనైతికంగా ప్రవర్తించడం.

సెక్షన్ 133 ఎన్నికల్లో అక్రమంగా వాహనాల వినియోగం.

సెక్షన్ 134బి పోలింగ్ కేంద్రం చూట్టూ అక్రమంగా సంచరించడం.

**మీ ఫిర్యాదుపై చర్యలిలా**

కంట్రోల్ రూంలో ఉండేవారు ఫిర్యాదుదారుని చిరునామా, ఇతర వివరాలు నమోదు చేసుకుంటారు. ఇది సంబంధిత జిల్లా కలెక్టర్‌కు ఎస్‌ఎంఎస్ రూపంలో వెళుతుంది. వెంటనే కలెక్టర్ ఆర్డీవో, డీఎస్పీలతో విచారణ చేయిస్తారు. నివేదికలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయానికి తెలియజేస్తారు. కొన్ని గంటల్లోనే విచారణ ప్రక్రియ పూర్తయి చర్యలు కూడా తీసుకుంటున్నారు. ఈ వివరాలను www.ceoandhra.nic.in అనే వెబ్‌సైట్‌లో పెడుతున్నారు. ప్రజలు తమ ఫిర్యాదు ఏ స్థితిలో ఉందో దీంట్లో చూసి తెలుసుకోవచ్చు.

సెక్షన్ 135 పోలింగ్ కేంద్రం నుంచి బ్యాలెట్ పత్రాలను తీసుకువెళ్ళడం.

సెక్షన్ 135ఎ పోలింగ్ కేంద్రాల ఆక్రమణ, రిగ్గింగ్.

సెక్షన్ 136 బ్యాలెట్ పత్రాలు, ఎన్నికల పేపర్లు, డాక్యుమెంట్లు, బ్యాలెట్, బాక్యులను ధ్వంసంచేయడం.

**షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల (అత్యాచారాల నిరోధక చట్టం 1989)**

**సెక్షన్ 3 అత్యాచారాల నేరాలకు శిక్ష :**

సెక్షన్ 3(1) షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు చెందని వ్యక్తి ఎవరైనా

**సెక్షన్ 3 (1) (VII) :** చట్టం నిర్దేశించిన పద్ధతిలో కాకుండా షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తిని తాము నిర్దేశించిన పద్ధతిలో ఏదేని అభ్యర్థికి ఓటు వేయాలని లేదా వేయవద్దని మరేవిధంగానైనా బలవంతం చేసినా

**సెక్షన్ 3 (1) (IX) :** ప్రభుత్వ అధికారులకు తప్పుడు లేక ప్రాముఖ్యంకాని సమాచారమిచ్చి తద్వారా ఆ అధికారి షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తిపై తన అధికారాన్ని ఉపయోగించి గాయపచడం లేదా బాధించే విధంగా చేసినా.

**సెక్షన్ 3 (1) (X) :** షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన వారిని బహిరంగంగా అవమానపరిచి వేధించినా.

సెక్షన్ 3 (2) : షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు చందని వ్యక్తి.

**సెక్షన్ 3 (2) (VII) :** ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా ఈ సెక్షన్‌లో ఉన్న నేరాలను చేసినట్లయితే సంవత్సరానికి తక్కువ కాకుండా ఆ నేరానికి తగిన శిక్షకాలం ఎంత ఉందో అంతవరకు శిక్ష పొడగించవచ్చు.

**ఎన్నికల ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ 1100**

అభ్యర్థులు రాజకీయ పార్టీల నేతలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ల్యాండ్ ఫోన్ నుంచి టోల్‌ఫ్రీ నంబరు **1100** కి ఉచితంగా ఫోన్‌చేసి ఫిర్యాదుచేయవచ్చు. సెల్‌ఫోన్ నుంచి ఫిర్యాదు చేయాలనుకునే వారు **040-27071190** నంబరుకు ఫోన్‌చేస్తేచాలు. ఇంటర్‌నెట్‌ద్వారా **www.ap.gov.in/c2g** వెబ్‌సైట్‌లో ఫిర్యాదుచేయవచ్చు.


**జాతీయ దళిత ఎన్నికల నిఘా ఆంధ్రప్రదేశ్**

ఇం.నెం. 10-3-129, 2వ అంతస్తు, టీచర్స్ కాలనీ, ఈస్ట్‌మారేడుపల్లి, సికింద్రాబాద్ - 500 026.

**ఉచిత ఫోన్ లైన్ - 18004255535,** ల్యాండ్ లైన్ : 040- **27737093**, E-mail : sakshi_ap@satyam.net.in

# ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల ఎన్నికల అధికారుల ఫోన్ నంబర్లు

| క్ర.సం. | జిల్లా | కలెక్టర్ పేరు | జిల్లా ఎన్నికల అధికారి | ఆఫీస్ ఫోన్ | ఆఫీస్ ఫ్యాక్స్ | సెల్ నం. | ఇ-మెయిల్ |
|---|---|---|---|---|---|---|---|
| 1. | అదిలాబాద్ | శ్రీ అహ్మద్ నదీమ్, ఐఎయస్ | డిఇఒ | 08732-226203 | 226202 | 9849904322 | collector_adbd@ap.gov.in |
| 2. | నిజామాబాద్ | శ్రీ బి.రామాంజనేయులు,ఐఎయస్ | డిఇఒ | 08462-221966<br>231026 | 232001 | 9849904303 | collector_nzmd@ap.gov.in |
| 3. | కరీంనగర్ | శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా,ఐఎయస్ | డిఇఒ | 0878 2262301 | 2242501 | 9889904351<br>9490162040 | collector_kmnr@ap.gov.in |
| 4. | మెదక్ | శ్రీ పీయూష్ కుమార్ , ఐఎయస్ | డిఇఒ | 08455-276555 | 276555 | 9849904295<br>9849904282 | collector_mdk@ap.gov.in |
| 5. | రంగారెడ్డి | శ్రీ యమ్. దాన కిశోర్, ఐఎయస్ | డిఇఒ | 040-23234774 | | 9848735555 | collector_rr@ap.gov.in |
| 6. | హైదరాబాద్ | శ్రీ యస్.పి.సింగ్ ఐఎయస్ | డిఇఒ | 040-23262226<br>23227558 | 23261262 | 9440815888 | commissioner@ghmc.gov.in |
| 7. | మహబూబ్‌నగర్ | శ్రీమతి దమయంతి,ఐఎయస్ | డిఇఒ | 08542-242322 | 244136 | 9440339222 | collector_mbnr@ap.gov.in |
| 8. | నల్గొండ | శ్రీ యమ్. పురుషోత్తంరెడ్డి ,ఐఎయస్ | డిఇఒ | 08682-232302 | 232981 | 9985915000 | collector_nlg@ap.gov.in |
| 9. | వరంగల్ | శ్రీ బి.జనార్ధన్ రెడ్డి, ఐఎయస్ | డిఇఒ | 0870-2511777 | 2511100 | 9704560800<br>9704560801 | collector_wgl@ap.gov.in |
| 10. | ఖమ్మం | శ్రీ ఉషారాణి.వి, ఐఎయస్ | డిఇఒ | 08742-224641 | 225181 | 9440399000 | collector_kmm@ap.gov.in |
| 11. | శ్రీకాకుళం | శ్రీ యన్.శ్రీకాంత్, ఐఎయస్ | డిఇఒ | 08942-222555 | 222510 | 9490612827 | collector_sklm@ap.gov.in |
| 12. | విజయనగరం | శ్రీ రామనారయణ రెడ్డి, ఐఎయస్ | డిఇఒ | 08922-276720 | 275802 | 9490194666 | collector_vzm@ap.gov.in |
| 13. | విశాఖపట్నం | శ్రీ సంజయ్ కుమార్, ఐఎయస్ | డిఇఒ | 0891-2563257 | 2564426 | 9848169510 | collector_vsp@ap.gov.in |
| 14. | తూర్పుగోదావరి | శ్రీ గోపాల కృష్ణ ద్వివేది, ఐఎయస్ | డిఇఒ | 0884-2361200 | 2353480 | 9849903899 | collector_eg@ap.gov.in |
| 15. | పశ్చిమగోదావరి | శ్రీమతి జయలక్ష్మి, ఐఎయస్ | డిఇఒ | 08812-230051 | 230052 | 9490764999 | collector_wg@ap.gov.in |
| 16. | కృష్ణా | శ్రీ యన్. శ్రీధర్, ఐఎయస్ | డిఇఒ | 08672-252000 | | 9849903958 | collector_krsn@ap.gov.in |
| 17. | గుంటూరు | శ్రీ బి.వెంకటేశం, ఐఎయస్ | డిఇఒ | 0863-2234200 | 2225907 | 9849904002 | collector_gtr@ap.gov.in |
| 18. | ప్రకాశం | శ్రీమతి కె. దేవానంద్, ఐఎయస్ | డిఇఒ | 08592-231222 | 227888 | 9849904050 | collector_pksm@ap.gov.in |
| 19. | నెల్లూరు | శ్రీ కె. రామ్ గోపాల్, ఐఎయస్ | డిఇఒ | 0861-2331990 | 2331626 | 9849904051 | collector_nlr@ap.gov.in |
| 20. | కడప | శ్రీ శశిభూషన్ కుమార్, ఐఎయస్ | డిఇఒ | 08562-244301<br>244676, 244168 | 244302 | 9440399000 | collector_kdp@ap.gov.in |
| 21. | కర్నూల్ | శ్రీ ముకేష్ కుమార్ మీనా, ఐఎయస్ | డిఇఒ | 08518-220396 | 221914 | 9440290999 | collector_knl@ap.gov.in |
| 22. | అనంతపూర్ | శ్రీ వి.అనిల్ కుమార్, ఐఎయస్ | డిఇఒ | 08554-275811/06 | 274081 | 9000551355 | collector_atp@ap.gov.in |
| 23. | చిత్తూరు | శ్రీ యమ్.రవిచంద్ర, ఐఎయస్ | డిఇఒ | 08572-241250 | 240074 | 9491077001 | collector_cttr@ap.gov.in |

# దళితులపై జరిగిన అత్యాచార నేరాలు : ఫిబ్రవరి - మార్చి 2009

| వ. నెం. | స్థలము | అత్యాచార స్వభావం | తేదీ/సంఘటన వివరాలు |
|---|---|---|---|
| 1. | గుంటూరు | కులదూషణ | 02.02.09 తుళ్ళూరు మండల పరిధిలోని నెక్కలు గ్రామంలో బాలమ్మ అనే దళిత మహిళపై అదే గ్రామానికి చెందిన రావెల సాంబశివరావు కులం పేరుతో దూషించి, దాడిచేశాడు. |
| 2. | కడప | మైనరుబాలికపై అత్యాచారం | 02..02.09 కమలాపురం (మం) చదిపిరాళ్ళకు చెందిన మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన ప్రభాకర్ అత్యాచారం చేశాడు |
| 3. | కడప | కులదూషణ | 03.02.09 దళితులు పిల్లలు, అగ్రవర్ణాల పిల్లలు పాఠశాలలో ప్రక్కప్రక్కనే కూర్చున్నారని కులం పేరుతో దూషించి, వారి తల్లి, దండ్రులపై దాడి చేసి, తలలుపగులగొట్టిన అగ్రవర్ణాలు. |
| 4. | శ్రీకాకుళం | కులదూషణ | 01.02.09 సీతంపేట, మైనారిటీ వర్గమైన గిరిజనులకు కులంపేరుతో దూషించి, వారిని మంచి నీళ్ళు వాడుకోనివ్వకుండా బావిని ముళ్ళకంపలతో మూయించిన వి.ఎ.ఒ వీరన్నాయుడు మరియు పైడి కులస్తులు. |
| 5. | తూర్పుగోదావరి | గ్రామ బహిష్కరణ | 05.02.09 మండపేట మం, తాపేశ్వరం పేకేటి పాకలు అన్యాయాన్ని ఎదిరించిన ముగ్గురు మహిళల కుటుంబాలు గ్రామబహిష్కరణకు గురయ్యారు. |
| 6. | కడప | కులదూషణ, దాడి | 04.02.09 ఓబులవారిపాలెం, జిల్లాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న శివకుమార్ అనే దళిత బాలుడు తనతోటి విద్యార్థిని అయిన అగ్రవర్ణాలకు చెందిన బాలికతో మాట్లాడినందుకు కులంపేరుతో దూషించి, దాడిచేసిన మురళీమోహన్‌రెడ్డి ఇదేమని ప్రశ్నించిన శివకుమార్ తండ్రిని సైతం గాయపర్చాడు. |
| 7. | ఖమ్మం | వేధింపులు | 05.02.09 దుమ్ముగూడెం, నిడాకుల మడుగుకు చెందిన ఇంటర్ విద్యార్థినిపై కాంగ్రెస్ నాయకుడు బి.శివాజీ వేధింపులకు గురిచేస్తున్నాడు. |
| 8. | మహబూబ్‌నగర్ | దాడి, కులదూషణ | 08.02.09 వనపర్తి, వార్డు సమావేశంలో పట్టణంలో నెలకొన్న మంచినీటి సమస్యను దళితుడైన పరంజ్యోతి ప్రశ్నిస్తుండగా వైస్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఫయాజుద్దీన్‌లు దాడిచేసి, దూషిస్తూ పిడిగుద్దులు గుద్దారు. |
| 9. | ప్రకాశం | కులదూషణ | 08.02.09 మంగులూరు, కొయ్యల ఇశ్రాయేలును కులంపేరుతో దూషించిన అంజంరాజు, వెంకంరాజు. |
| 10. | కృష్ణా | మైనర్‌బాలికపై అత్యాచారం | 10.02.09 కలిదిండి, అమరావతికి చెందిన మైనర్‌బాలికపై (14) అత్యాచారం చేసిన శ్రీను (18). |
| 11. | ప్రకాశం | అత్యాచార యత్నం దాడి | 04.02-09 మార్కాపురం మున్సిపాలిటీ, పెద్దారవీడు (మం) పుచ్చకాయల పల్లి గ్రామానికి చెందిన మహిళపై అత్యాచారానికి యత్నించి, దాడిచేసిన కాశయ్య. |
| 12. | విశాఖపట్నం | మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం | 11.02.09 సాలిపేటలో ఉంటున్న మైనర్ బాలికపై (16) అత్యాచారం చేసిన ఆరుగురు మానవ మృగాలు. |
| 13. | ప్రకాశం | కులదూషణ | 14.02.09 అద్దంకి, గిరిజన యానాది కులానికి చెందిన రిటైర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్‌గా పనిచేసిన బొమ్మనంపాడు గ్రామానికి చెందిన ఎలికా పెద వెంకటస్వామి తనకు ఇవ్వవలసిన 60 వేల రూపాయలనే తిరిగి ఇవ్వమని అడిగినందుకు కులంపేరుతో దూషించిన రజక కులస్తులైన హరిబాబు, దుర్గ. |
| 14. | శ్రీకాకుళం | మైనర్‌బాలికపై సామూహిక అత్యాచారాం | 14.02.09 సోంపేట (మం) లక్కవరం గ్రామం, పలాసపురంలో 10వ తరగతి చదువుతున్న బాలికను నమ్మించి మోసంచేసి, ఆతరువాత సంవత్సరకాలంగా ఆమెపై అత్యాచారం జరుపుతున్న గార బాబ్జీ అతని స్నేహితులు ఇతర ముగ్గురు. |

| వ. నెం. | స్థలము | అత్యాచార స్వభావం | తేది/సంఘటన వివరాలు |
|---|---|---|---|
| 15. | ఖమ్మం | మైనర్ బాలికపై అత్యాచార యత్నం | 17.02.09 మండల పరిధిలోని పాటివారిగూడెంలో ఓ మైనర్ గిరిజన బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన రఘు మరియు ఇతర ముగ్గురు. |
| 16. | వరంగల్ | మైనర్ బాలికపై అత్యాచార యత్నం | 17.02.09 గూడూరు (మం) దామరవంచ శివారు చెక్రు తండాలలో నాలుగేళ్ళ బాలికపై బాలజీ (15) అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. |
| 17. | నిజామాబాద్ | మైనర్ బాలికపై అత్యాచార యత్నం | 17.02.09 నాగిరెడ్డిపేట (మం) కేంద్రానికి చెందిన 12 సం॥ల మైనర్‌బాలికపై అదే గ్రామానికి చెందిన చాకలి బాబు (35) అత్యాచారయత్నానికి పాల్పడినాడు. |
| 18. | తూర్పుగోదావరి | మైనర్ బాలికపై ప్రిన్సిపాల్ లెక్చరర్ మరియు తోటి విద్యార్థి అత్యాచారం | 19.02.09 గోకవవరం బియస్‌ఆర్ కళాశాలలో ఇంటర్ యమ్ఎల్‌టి గ్రూపు మొదటి సం॥ చదువుతున్న మైనర్ బాలికపై గత సంవత్సరం అక్టోబర్ 25వ తేదీన కాలేజి ప్రిన్సిపల్ థామస్ కుమార్, ఇంగ్లీష్ లెక్చరర్ దుర్గాప్రసాద్ అత్యాచారం చేశారు. అదిగమనించిన సహవిద్యార్థి బ్లాక్‌మెయిల్ చేసి ఆమెను లైంగికంగా వేధించి, తన కోరిక తీర్చుకున్నాడు. |
| 19. | గుంటూరు | కులదూషణ, దాడి | 20.02.09 నకరికల్, మండలంలోని కండ్లకుంట గ్రామంలోగల యస్సీ కులానికి చెందిన మేడా గోవింద్, మేడా వీరయ్యల ఇంటిపై దాడిచేసి, కులంపేరుతో దూషించి, గాయపర్చిన గ్రామ పెత్తందార్లు. |
| 20. | శ్రీకాకుళం | మైనర్ బాలికను ప్రేమపేరుతో మోసం, లైంగిక వేధింపులు | 14.03.09 సోమంపేట (మం) లక్కవరంలో పలసాపురంలో 10వ తరగతి చదువుతున్న మైనర్ బాలికను ప్రేమించమని మోసం చేసి, అతనితో పాటు మరో ముగ్గురు స్నేహితులతో కలిసి గత సం॥ కాలంగా లైంగికంగా అనుభవిస్తూన్నారు. ఆమె అరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తీసుకుకెళ్ళగా ఆమెను పరీక్షించి వైద్యులు గర్భవతిగా నిర్ధారించారు. |
| 21. | హైదరాబాద్ | వేధింపులు | 10.03.09 అడ్డగుట్ట, ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌లో నివాసం ఉంటున్న బైండ్ల సోమయ్య కుమారుడు సురేష్ (19) అనేవ్యక్తి అదే ప్రాంతానికి చెందిన ఒక యువతిని వేధిస్తున్నాడు. |
| 22. | చిత్తూరు | కులదూషణ | 07.03.09 యాదమరి మాజీ ఎం.పి.పి. రాష్ట్ర తెలుగుదేశం యస్సీ సెల్ కార్యదర్శి రాజమాణిక్యంను యస్.పి. లక్ష్మీ కాంతారెడ్డి కోర్టు అవనరలో కులంపేరుతో దూషించాడు. |
| 23. | చిత్తూరు | దాడి | 07.03.09 పీలేరు (మం) వి.ఆర్. అగ్రహారం పంచాయితీ అరవ వాండ్లపాలెంకు చెందిన ఫాతీమాబేగం తన అనుచరులతో కలిసి రఘునాథరెడ్డి, రెడ్డప్పలపై భూ వివాదంలో రివాల్వర్‌తో దాడి చేశాడు. |
| 24. | శ్రీకాకులం | కులదూషణ | 08.03.09 శ్రీకాకులం జిల్లా యస్పీ శ్రీకాంత్‌ను కులంపేరుతో దూషించి, అవమానించిన డిఐజి సౌమ్యమిశ్రా. |
| 25. | కృష్ణా | బాలికపై అత్యాచారం | 22.03.09 చందర్లపాడు (మం) తుర్లపాడు గ్రామానికి చెందిన ఓ బాలికపై అదే గ్రామానికి చెందిన చప్పిడి శివ అనే వ్యక్తి అత్యాచారం జరిపినట్లు బాలిక తల్లిదండ్రులు తెలిపారు. |
| 26. | కర్నూల్ | కులదూషణ, దాడి | 13.03.09 ఎమ్మిగనూరు (మం) కందనాతి గ్రామానికి చెందిన ఏసేపును అదే గ్రామానికిచెందిన వీరన్న, మరొ నల్గురు కులంపేరుతో దూషించి, దాడి చేశారు. |
| 27. | ఖమ్మం | దుర్భాషలు, దాడి | 13.03.09 పెనుబల్లి (మం) ఏరుగల్లు గ్రామానికి చెందిన సర్పంచ్ యస్.కె. కరిముళ్ళ అదే గ్రామానికి చెందిన యస్టీ కులస్తులపై దాడి చేసి, అసభ్యపదజాలంతో దూషించాడు. |
| 28. | మెదక్ | కులదూషణ | 23.03.09 మెదక్ (మం) బొల్లారం (గ్రామం) దుస్సామడుగు తాండ వాసి ఫూల్‌సింగ్ అతని భార్యా శారదను కులంపేరుతో దూషించి, దుర్భాషలాడిన మహేంద్ర షోరూమ్ శివరామ్. |
| 29. | కడప | దాడి | 23.03.09 ఓబులవారిపల్లె (మం) గోవిందపల్లె దళితులపై క్రికెట్ ఆడుతున్న సమయంలో బాల్ వారి ఇంట్లో పడిందని అగ్రహంతో దాడిచేసి, గాయపర్చిన అగ్రవర్ణాలవారు. |

| వ. నెం. | స్థలము | అత్యాచార స్వభావం | తేది/సంఘటన వివరాలు |
|---|---|---|---|
| 30. | చిత్తూరు | అత్యాచారం | 17.03.09 శ్రీకాళహస్తి, పెద్దపజాణీ యస్టీ కాలనీకి చెందిన బాలికపై (15) అత్యాచారం చేసిన అదేగ్రామానికి చెందిన ఏకిల వెంకటరమణ. |
| 31. | పశ్చిమగోదావరి | కులదూషణ | 12.03.09 పోడూరు (మం) కొమ్ముచిక్కాలకు చెందిన తానేటి సువార్త జడ్పి హైస్కూల్లో పిల్లలకు భోజనం పెడుతుండగా, రామకృష్ణం రాజు వచ్చి ఆమెను కులంపేరుతో, దుర్భాషలాడి దౌర్జన్యం చేశాడు. |
| 32. | హైదరాబాద్ | ప్రేమపేరుతో మోసం, కులదూషణ | 26.03.09 అడ్డగుట్టలోని హియానగర్ నివాసి సునీతా (21) అదేప్రాంతానికి చెందిన యూసుబ్‌బాబా గత 3 సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. తనను పెండ్లి చేసుకోమని యువతికోరగా అందుకు నిరాకరించడమేకాకుండా కులంపేరుతో దూషించాడు. |
| 33. | రంగారెడ్డి | మైనర్ వికలాంగ బాలికపై అత్యాచార యత్నం | 03.02.09 పరిగి (మం) రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 15 సంారాల వికలాంగురాలైన గిరిజన బాలిక సుల్తాన్‌పూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఇంట్లో ఉన్నబాలికకు డబ్బులు ఆశచూపి అదేగ్రామానికి చెందిన వడ్డె యాదయ్య (22) అత్యాచారం యత్నానికి పాల్పడ్డాడు. |
| 34. | మహబూబ్‌నగర్ | కులదూషణ | 26.03.09 ఊట్కూర్ మండల పరిధిలోని అవుసులోనిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ కతలప్పను సింగసాని జంబులప్ప (40) కులంపేరుతో దూషించి, దాడిచేసి కొట్టారు. |
| 35. | వరంగల్ | కులదూషణ, దాడి | 26.03.09 ములుగు పారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డి.లక్ష్మణ్‌రావు తన సహోద్యోగి అయిన పారెస్ట్ బీట్ ఆఫీసర్ లింగంను కులంపేరుతో దూషించాడు. |
| 36. | గుంటూరు | కులదూషణ | 28.03.09 అమృతలూరు (మం) గోవాడలో అమర్తలూరు బుచ్చమ్మ అనే మహిళ మదమంచి రాధాబాయి అనే రైతుకుచెందిన మొక్కజోన్న పంటకు కాపలావుంటుంది. మండవ సాంబశివరావు అనే రైతు రాధాబాయి పోలంమీదుగా తనపోలం వరకు ట్రాక్టర్ నడిపాడు. దీనివల్ల పంటనష్టం జరిగిందని అడిగినందుకు సాంబశివరావు బుచ్చమ్మను, ఆమె అల్లుడు జోనేష్‌ను కులంపేరుతో దూషించి, దౌర్జన్యం చేశాడు. |

**జాతీయ దళిత ఎన్నికల నిఘా ఆంధ్రప్రదేశ్**

ఇం.నెం. 10-3-129, 2వ అంతస్తు, టీచర్స్ కాలనీ, ఈస్ట్‌మారేడుపల్లి, సికింద్రాబాద్ - 500 026.

**ఉచిత ఫోన్ లైన్ - 18004255535, ల్యాండ్ లైన్ : 040- 27737093,**

E-mail : sakshi_ap@satyam.net.in

8/1,మూడవ అంతస్తు, సౌత్‌పటేల్ నగర్, న్యూఢిల్లి - 110008.

**ఫ్యాక్స్ : 91-11-25842251,** E-mail : ndew2009@gmail.com

**ప్రధాన ఎన్నికల అధికారి ఆంధ్రప్రదేశ్‌కు ఫిర్యాదు చేయాలంటే**

ఉచిత ఫోన్ లైన్ :1100

ల్యాండ్ లైన్ ఫోన్ :040-27071190

ఇంటర్‌నెట్ ద్వారా : www.ap.gov.in/c2g

## ఫిర్యాదు నమూనా

తేది :.....................................

పోలీస్ స్టేషన్ అధికారికి లేదా ఎలక్షన్ అధికారికి,

గ్రామం : మండలం :

జిల్లా : రాష్ట్రం :

విషయం : ఉదా॥ దళితులు, తమ ఓటు హక్కు వినియోగించుకోనివ్వకుండా భయపెట్టి మరియు దాడి చేసి నిరోధించినందుకు గాను అగ్రవర్ణ నిందితులపై ప్రథమ సమాచారం (ఓ.ప్ర) నమోదు చేయుట కొరకు.

1. ఫిర్యాదుదారు వివరాలు ( పేరు, తండ్రిపేరు, వయస్సు, వృత్తి, కులం / ఉపకులం, గ్రామం మరియు అడ్రస్)
2. జరిగిన సంఘటన వివరాలు

   ఎప్పుడు : తేది, సమయం ఎక్కడ : స్థలము ఎలా : సందర్భం మొదలగునవి వివరాలు

ఉదా॥ (పేరు..................తండ్రి పేరు........................ ) ఖమ్మం జిల్లాలోని వైరా మండలం............. గ్రామములో దళితులు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి మధ్యాహ్న 12.00 గం॥ సమయంలో పోలింగ్ బూత్‌కు వెళ్ళుచుండగా, మార్గమధ్యలో అగ్రవర్ణానికి చెందిన (పేర్లు / తండ్రి పేరు..............) వారు మాపై దాడిచేసి, కులంపేరుతో దూషించి, ఓటు వేయకుండా నిర్బంధించినారు. అందువలన మాలో (పేర్లు, తండ్రి పేరు) తీవ్రగాయాలకు గురైనారు. అంతేకాక మా ఓటును వారే వేసి, మా ఓటుహక్కును దుర్వినియోగం చేసినారు. అంతేకాక, తరువాత ఈ విషయాన్ని ఎవరికైనా తెలిపితే మమ్ములను చంపుతామని బెదిరించినారు....................................................

3. సంఘటనలో బాధింపబడిన ఇతర బాధితుల వివరాలు................................... (పేరు, తండ్రిపేరు, వయసు, వృత్తి, కులం/ ఉపకులం, గ్రామము మరియు అడ్రస్ ) (వరుసగా అందరి వివరాలు వ్రాయాలి).
4. సంఘటనలోని నిందితుల వివరాలు
   (పేరు, తండ్రిపేరు, వయసు, వృత్తి, కులం/ఉపకులం, గ్రామము మరియు అడ్రస్ ) ( అందరి వివరాలు వ్రాయాలి)
5. సాక్షుల వివరాలు
   (పేరు, తండ్రిపేరు, వయసు, వృత్తి, కులం/ఉపకులం, గ్రామము మరియు అడ్రస్ ) (వరుసగా అందరి వివరాలు మరియు డాక్యుమెంట్స్, పోటోలు ఇవ్వాలి, బాధితులకు మరియు నిందితులకు బంధుత్వంలేని సాక్షులు)
6. బాధితుల మరియు గ్రామ ప్రస్తుత పరిస్థితి (సంఘటన జరిగిన తరువాత బాధితులు బహిస్కరణకు గురయ్యారా ? లేక నిరాశ్రయులయ్యారా? భయాందోళనకు గురయ్యారా ? లేక గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉందా ? ) మొ॥ అంశాలు.
7. బాధితులు/ ఫిర్యాదుదారు ఈకేసు పెట్టడం ద్వారా ఏమి ఆశిస్తున్నారు లేదా కోరుతున్నారు అనే అంశాలు వ్రాయాలి.

**- ఫిర్యాదిదారు సంతకం**

**Book-Post** **Printed Matter**

**To**

మీ అభిప్రాయాలను ఈ క్రింది చిరునామాకు పంపండి.

**సాక్షి** హ్యూమన్ రైట్స్ వాచ్, ఎ.పి.

**ఇం.నెం. 10-3-129, 2వ అంతస్తు, టీచర్స్ కాలనీ, ఈస్ట్‌మారేడుపల్లి, సికింద్రాబాద్ - 500 026.**

**ఫోన్ : 040- 65440969, ఫ్యాక్స్ : 040- 27737086** ఇ-మెయిల్ sakshi_ap@satyam.net.in

వెబ్‌సైట్ : www.sakshiap.org **Toll Free Dalit Call No - 18004255535, 27737093**

Published by **V. Nanda Gopal,** Director, Sakshi Human Rights Watch, A.P. Secunderabad - 500 026.